వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 303
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
సెప్టెంబర్ 13, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



8లో..

## మావోయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

- డీజీపీ జితేందర్



వివరాలు 2లో..

# గుట్టుగా.. గుట్కా దందా

### విచ్చలవిడిగా విక్రయాలు

- ప్రభుత్వం నిషేధించినా ఆగని అమ్మకాలు
- అక్రమ వ్యాపారానికే వ్యాపారులు మొగ్గు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు
- తూతూ మంత్రపు దాడులతోనే సరి
- క్యాన్సర్ బారిన పడుతున్న యువత



ఉమ్మడి వరంగల్ జిల్లాలో గుట్టుగా గుట్కా దందా సాగుతోంది. ప్రభుత్వం అధికారికంగా గుట్కా, పొగాకు అమ్మకాలపై నిషేదం విధించినప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతూనే ఉన్నాయి. పాన్ షాపులు, కిరాణా షాపులు, మండల క్రేంద్రాలు, గ్రామాల్లో ఎక్కడ కావాలంటూ అక్కడ ఓపెన్ గానే లభిస్తున్నాయి. ఒక్కో గుట్కాపై హోల్ సేల్ వ్యాపారులకు 50శాతం, రిటైల్ వ్యాపారులకు 70 శాతం మార్జిన్ దక్కడంతో ఈ దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. అంతా బహిరంగంగానే సాగుతున్నా అరికట్టాల్సిన పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరించడం వెనుక పెద్ద కహానే ఉందన్న ప్రచారం సాగుతోంది. అయితే తమ ప్రతిష్ఠ దెబ్బతినకుండా అప్పడప్పడు తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి కొద్దో..గొప్పో గుట్కాలు స్వాధీనం చేసుకున్నట్లు రికార్డుల్లో చూపుతున్నారన్న విమర్శలున్నాయి. ఈ చీకటి వ్యవహారంలో గుట్కా వ్యాపారులనుంచి ప్రతి నెల పెద్ద మొత్తంలో మామూళ్లు ముడుతున్నందునే అటువైపు కన్నెత్తి చూసేవారే కరువయ్యారన్న ఆరోపణలున్నాయి. శనివారం ఒక్క రోజే హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు పోలీస్ స్టేషన్లలో రూ.10.50 లక్షల విలువచేసే గుట్కాలు పట్టుకున్నారంటే ఈ చీకటి వ్యాపారం ఎలా సాగుతుందో అర్థమవుతోంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



2లో..

## దుర్గాదేవి ఉత్సవాలకు అనుమతివ్వండి


- పురావస్తు శాఖను కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి



2లో..

## నగరాభివృద్ధే లక్ష్యం

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## చెస్ ఆడిన ఎమ్మెల్యేలు

చెస్ లాంటి మేధో క్రీడలు యువతకు మానసిక వికాసాన్ని అందిస్తాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండలోని 61వ డివిజన్ ప్రశాంత్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చెస్ క్లబ్‌ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అయితే నిత్యం బిజీబిజీగా ఉండే ఎమ్మెల్యేలిద్దరూ కొంత సేపు చెస్ ఆడి, స్థానికులను, కార్యకర్తలను ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చెస్ వ్యూహాత్మక ఆలోచనా శక్తిని, నిర్ణయాధికారాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. నాగరాజు మాట్లాడుతూ, యువత చెస్ వంటి ఆటలవైపు దృష్టి సారించడం వల్ల వారి భవిష్యత్తు దృఢంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక నాయకులు రమాకాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, చెస్ అభిమానులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ

# గుట్టుగా గుట్కా దందా





- విచ్చలవిడిగా విక్రయాలు
- ప్రభుత్వం నిషేధించినా ఆగని అమ్మకాలు
- అక్రమ వ్యాపారానికే వ్యాపారుల మొగ్గు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు
- తూతూ మంత్రపు దాడులతోనే సరి
- క్యాన్సర్ బారిన పడుతున్న యువత

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా, పోగాకు విక్రయాల దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. కొంత మంది అక్రమార్కులు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో గుట్కా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. నిషేధిత గుట్కా, ఖైనీ, పాన్ పరాగ్ తదితర ఉత్పత్తులను బెంగళూర్, బళ్లారి, తదితర ప్రాంతాలనుంచి అక్రమ మార్గాల్లో ఇక్కడికి తీసుకొచ్చి రాత్రి పూట రహస్యంగా గ్రామాలకు చేరవేస్తున్నారు. అయితే గుట్టుగా సాగుతున్న ఈ వ్యాపారాన్ని పూర్తి స్థాయిలో అరికట్టడం పోలీసులకు సవాల్ గా మారుతోంది.

### తాజాగా అరెస్టులు..

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గుట్కా, పొగాకు అమ్మకాలను నిర్వహిస్తున్న ఇంటిపై టాస్క్ ఫోర్స్ బృందం ఇచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం సుబేదారి పోలీసులు దాడులు నిర్వహించారు. ఉప్పల్ కమలాపూర్ మండలానికి చెందిన అకినెపల్లి వంశీధర్ ఇంటిపై టాస్క్ ఫోర్స్, పోలీసులు చేసిన దాడిలో రూ.10,03,760 విలువ కలిగిన నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని సుబేదారి పోలీసులకు అప్పగించారు. కాగా వరంగల్ మట్టెవాడ ప్రాంతానికి చెందిన కోలారియా ధీరజ్, కరీంనగర్ ప్రాంతానికి చెదిన గాజుల అనిల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఎస్సై వీర స్వామి, సిబ్బంది, సుబేదారి పోలీసులు పాల్గొన్నారు.

### కాకాజీ కాలనీలో..

హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకాజీ కాలనీలో శనివారం సబ్ ఇన్ స్పెక్టర్ సతీష్, క్రైమ్ టీం రావుఫ్, అశోక్ పెట్రోలింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఫోజె రామ్, దశరథులు స్కూటీ మీద కాకాజీ కాలనీలో గుట్కాలు సరఫరా చేస్తుండగా అరెస్ట్ చేశారు. యాక్టివా మోటార్ సైకిల్ పై మూడు బ్యాగుల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులను దుకాణాలకు రవాణా చేస్తుండగా వారిని హనుమకొండ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వారి నుంచి సుమారు రూ.35 వేల విలువచేసే నిషేధిత పొగాకు ఉత్పత్తులను, యాక్టివా మోటార్ సైకిల్ ని సీజ్ చేసినట్లు హనుమకొండ ఇన్ స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.

### వ్యాపారుల కొత్త మార్గాలు..

సాధారణంగా గుట్కా అక్రమ రవాణా చేసేవారు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి తెచ్చి తెలంగాణలో అమ్ముతుంటారు. అయితే, ఇప్పుడు స్థానికంగానే తయారు చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో గుట్కా రవాణా మార్గాలను పసిగట్టి అడ్డుకోవడం పోలీసులకు మరింత సవాల్‌గా మారింది. జిల్లా వ్యాప్తంగా చిన్నచిన్న కిరాణా దుకాణాలు, పాన్‌షాపులు, బార్లలో గుట్కా దొరుకుతోంది. స్కూటీలు, కార్ల ద్వారా ఇంటింటికీ డెలివరీ చేసే వ్యవస్థ కూడా ఈ వ్యాపారానికి ఊతమిస్తోంది. కేవలం కొరియర్ ద్వారానే కాకుండా, బస్సులు, రైళ్లలో బ్యాగుల్లో పెట్టుకుని గుట్కా సరఫరా చేస్తున్న ముఠాలు కూడా ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

### యువతపై ప్రభావం

గుట్కా, పొగాకు ఉత్పత్తుల అక్రమ అమ్మకాలపై పోలీసులు ఎన్ని దాడులు చేసినా, ఈ వ్యాపారం ఆగడం లేదు. దీని వల్ల యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు సామాజిక సమస్యలూ పెరుగుతున్నాయి. నిషేధం ఉన్నప్పటికీ, మార్కెట్‌లో గుట్కా అందుబాటులో ఉండటం యువతలో ఆందోళన కలిగిస్తోంది.

గుట్కా, పొగాకు ఉత్పత్తుల అక్రమ వ్యాపారంలో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ పోలీసులు చేస్తున్న హెచ్చరికలను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అక్రమ రవాణా, నిల్వ గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటూ వారు కోరినప్పటికీ అక్రమ దందా గురించి చెప్పే వారే కరువయ్యారు. ఈ వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రజల సహకారం కూడా అవసరమని పోలీసులు చెబుతున్నారు.

### ముడుపులతో..

గుట్కా, పొగాకు దందాలో పోలీసులకు నెల వారీగా పెద్ద మొత్తంలో ముడుపులు అందుతున్నట్లు ప్రచారం సాగుతోంది. నగరంలో ఎక్కడెక్కడ గుట్కా గోదాములు ఉన్నాయి.. ఎవరు ఈ అక్రమ వ్యాపారంలో భాగస్వాములన్న సమాచారం మొత్తం పోలీసుల వద్ద ఉన్నప్పటికీ ఆ సమాచారాన్ని వారు గోప్యంగా ఉంచుతున్నట్లు ఆరోపణలున్నాయి. గుట్కా, పోగాకు ఉత్పత్తులతో యువత చిత్తవుతున్నా, క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు పోతున్నప్పటికీ పోలీసులు కాని, టాస్క్ ఫోర్స్ అధికారులు కాని పెద్దగా పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. నిజంగా గుట్కాను నిషేధించాలన్న ఆలోచనే పోలీసులకు ఉంటే అది పెద్ద సమస్యే కాదంటున్నారు.



## నగరాభివృద్దే లక్ష్యం

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. వరంగల్ తూర్పులోని జీడబ్ల్యూ ఎంసీ 21వ డివిజన్ ఎల్ బీ నగర్ లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్స్ పనులకు మంత్రి సురేఖ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదే విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గలో రూ. 150 లక్షలతో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ. 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 26వ డివిజన్ గిర్మాజీపేటలో రూ. 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్స్ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.

## దుర్గాదేవి ఉత్సవాలకు అనుమతివ్వండి

- పురావస్తు శాఖను కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రసిద్ధిగాంచిన శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో ఈ నెల 22 నుంచి వచ్చే నెల 2 తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు పురావస్తు శాఖ అధికారులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అనుమతి కోరారు. ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలోనే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈ ఆలయ ప్రాంగణంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టచడంతో పాటు ప్రత్యేకంగా రాత్రి 9 గంటల వరకు దర్శనాలకు అదనపు సమయాన్ని కల్పించాలని పురావస్తు శాఖ అధికారులను ఎంపీ కోరారు. ఈ మేరకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్ధన పట్ల వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందస్తుగానే అనుమతులు ఇచ్చారు. ఈ అనుమతితో భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకుంటూ, పూజా కార్యక్రమాల్లో పాల్గొనగలరని ఎంపీ కోరారు.

## అమ్మవారిపేట జాతరకు సహకరించాలి

☐ మంత్రి సురేఖను కోరిన ఆలయ కమిటీ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దామెర గుట్టల్లోని అమ్మవారిపేట శ్రీ సమ్మక్క, సారలమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆర్చి నిర్మాణంతోపాటు గద్దెల భూమిని సర్వే చేయించి ఆలయానికి కేటాయించాలని, మరమ్మతులు, లైటింగ్ రహదారి, బోర్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదే విధంగా పర్వతాల మల్లన్న కు మెట్ల సౌకర్యం, లైటింగ్, మైక్ ఏర్పాటు



చేయాలన్నారు. సర్వే నెంబర్ 765 లోని ప్రభుత్వ భూమిని ఉర్సు శివారు గట్టమ్మ దేవతకు కేటాయించాలని, అమ్మవారి శాశ్వత కమిటీని యథావిధిగా కొనసాగించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జాతర ఆర్గనైజర్ దాసి రాందేవ్, కమిటీ సభ్యులు, పూజారి పెద్దబడ్డి బౌరిశెట్టి శ్యాంసుదర్, బౌరిశెట్టి మల్లేశం, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిజాం పాలనను ఓడించింది కమ్యూనిస్టులే

◆ సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి
◆ ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం



**వరంగల్ వాయిస్, జనగామ:** నిజాం నిరంకుశ పాలనను, భూస్వాముల అరాచకాలను ఎదిరించి, తెలంగాణ సాయుధ పోరాటంలో విజయం సాధించింది కేవలం కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా జనగామలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని దుయ్యబట్టారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ పోరాటం కేవలం నిజాం పాలనకు వ్యతిరేకంగానే కాకుండా, వెట్టి చాకిరి వ్యవస్థను రద్దు చేసి, పేద ప్రజలకు పౌర హక్కులను సాధించడం కోసం జరిగిందని వివరించారు. ఈ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని శ్రీనివాసరావు తెలిపారు. అంతేకాకుండా, కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులయ్యారని అన్నారు. ఈ పోరాటంలో పాల్గొనని బీజేపీ, దీనిని హిందూ–ముస్లింల మధ్య జరిగిన సంఘర్షణగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. భవిష్యత్ తరాలకు తప్పుడు చరిత్రను అందిస్తే తెలంగాణ ప్రజలు సహించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూస్వాముల ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే రజాకార్ల సైన్యాన్ని ఏర్పాటు చేశారని, ఈ చరిత్రపై బీజేపీ తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తోందని శ్రీనివాసరావు అన్నారు. సినిమాల ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపై తమ భావజాల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా నాయకులు కావటి యాదగిరి, చామకూర యాకూబ్, చింతకింది అరుణ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే నాగరాజు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని తన క్యాంపు కార్యాలయంలో 14వ డివిజన్‌కు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి సుమారు 30 మంది నాయకులు, కార్యకర్తలకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీజేపీ జిల్లా నాయకుడు, వాల్మీకి జిల్లా సంఘం అధ్యక్షుడు పెనుకుల సాంబయ్య, పెనుకుల ఐలయ్య, రమేష్ రామచందర్, మధురనగర్ అధ్యక్షుడు గూడూరు ఎల్లయ్య, సచిన్, హరినాథ్, ఈశ్వర్, రాజు, సాయిగణేష్ కాలనీ అధ్యక్షుడు బూసా రమేష్, టీఆర్ఎస్ కాలనీ అధ్యక్షుడు వేణుగోపాల్, వెంకటయ్య, మైపాల్ రెడ్డి, గోపినాథ్, సురేందర్, రాజు, నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడుప మహేష్, చిలువేరు శ్రీనివాస్, సౌరం చిన్నయ్య, ప్రభాకర్, గూడూరు ఎల్లయ్య, సౌరం మాణిక్య, అభికేశం, రాజు, నిరంజన్ దాసు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, దామెర:** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్, దాని అనుబంధ సంఘాలు ముట్టడించనున్నాయి. ఈ నెల 15న నిర్వహించనున్న ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ దామెర మండల అధ్యక్షులు గోవిందు రవికుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి మొదటి సంతకం వికలాంగులు, వృద్ధుల సంక్షేమంపైనే ఉంటుందని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ, 20 నెలలు గడుస్తున్నా పెన్షన్లు పెంచకుండా హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రవికుమార్ మాదిగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిమ్మల సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోల్ రాజు, రాజేందర్, వడ్డేపల్లి రాజు, నరసయ్య, రజిత, వేల్పుల శ్రీనివాస, కొడకండ్ల శ్రీను, గోవింద్, కమలాకర్, పరిమళ, శ్రీధర్, గజ్జి మధు, గజ్జి అభిలాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

◆ ఏఎంసీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ– రవీందర్

**వరంగల్ వాయిస్, కమలాపూర్:** దేశానికి రైతు, చేనేత కార్మికుడు రెండు కళ్లలాంటివారని, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన చేనేత పారిశ్రామిక సహకార సంఘం 75వ వార్షిక మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ





సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ గృహాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో నిరుపేద చేనేత కార్మికులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఏడీఎం, డీఎం, మేనేజర్ సామల దామోదర్, తాటిపాముల రాములు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడల అధికారి అశోక్‌కు నాయిని అభినందన



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ సెమినార్‌కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడలు, యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్‌ను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో డివైఎస్ఓ అశోక్ కుమార్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొనడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు జోస్ అలుకాస్ ఆధ్వర్యంలో కంప్యూటర్లు బహుకరణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** నగరంలోని ప్రసిద్ధ నగల దుకాణం జోస్ అలుకాస్, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిచ్చింది. హనుమకొండ, వరంగల్, కాజీపేటలలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలకు రూ.12 లక్షల విలువైన కంప్యూటర్లు, ఇతర సామగ్రిని అందజేసింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో హనుమకొండ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జోస్ అలుకాస్ హనుమకొండ మేనేజర్ టీ. స్మితీష్, అసిస్టెంట్ మేనేజర్ గిరీష్, అకౌంట్స్ మేనేజర్ సుధీష్, అలాగే ఈ సహాయం అందుకున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. జూలై వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాల, రైల్వే గేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఖిలా వరంగల్ ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాల, కాజీపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కాజీపేట జాగీర్ మండల పరిషత్ పాఠశాల, వేలేరు పాఠశాలల ప్రతినిధులు ఈ బహుమతులను స్వీకరించారు. విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల:** ఇటీవల మరణించిన మాజీ జడ్పీటీసీ సిలువేరు మొగిలి, నిగ్గుల రూప కుటుంబాలను పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించారు. శనివారం ఆయన పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మొగిలి కుటుంబ సభ్యులను, హైబోత్‌పల్లి గ్రామానికి చెందిన నిగ్గుల రూప కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్‌కుమార్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, దయ్యాల దేవరాజ్, ఎం. బాబు యాదవ్, ముస్కె సంతోష్, మండల నాయకులు జి.నర్సయ్య, ఎం.సంతోష్ రావు, ఎస్.మహేష్, కాసిగొని లింగయ్య, బూత్ అధ్యక్షులు ముస్కె భగత్, ఎ.సురేష్, మహేందర్ రెడ్డి, భిక్షపతి, సీనియర్ నాయకులు పి.లింగ రావు, డి.రఘుపతిరావు, సారయ్య, ఎల్లాస్వామి, బాబు, పి.శ్రీనివాస్ రావు, ఎం.నాగరాజు, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 28న పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రదానం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలోని పద్మశాలి విద్యార్థులకు ఈ నెల 28న ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు పద్మశాలి ప్రతిభా పురస్కారాల (పోపా) జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ తెలిపారు. శనివారం శివనగర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, పద్మశాలి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ గోషికొండ సుధాకర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్, జేఈఈ, నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పద్మశాలి విద్యార్థులు ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ దరఖాస్తులను వరంగల్‌లోని రాధిక థియేటర్ దగ్గర ఉన్న ప్రతిభా గ్రాఫిక్స్ లేదా హనుమకొండ చౌరస్తా వద్ద ఉన్న ప్రగతి గ్రాఫిక్స్ కార్యాలయాల్లో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, కో–కన్వీనర్లు ధర్మపురి రాజగోవిందు, బైరి శ్యాంసుందర్, దిడ్డి అనిల్, మాటేటి సంతోష్, వట్నాల సత్యనారాయణ, ఆడెపు శ్యామ్, కోడం శ్రీధర్, బత్తుల సత్యం, అశోక్, గుండేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రాజ్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, వరంగల్:** మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ హరీష్ రాజ్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా వరంగల్‌లోని నాని గార్డెన్స్‌లో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ డాక్టర్ హరీష్ రాజ్ తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాలకు డీఎంహెచ్ఓగా అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ప్రజారోగ్యానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం డాక్టర్ హరీష్ రాజ్, ఆయన సతీమణి పద్మ దంపతులను శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా అధ్యక్షులు జన్ను కోర్నల్, నర్సింగ్ ఆఫీసర్లు సబిత, స్వప్న, ఏ.ఎన్.ఎం.లు గీత, మంజుల, శైలజ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# లా విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం




**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) లోని లా విద్యార్థుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం తెలిపారు. తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న విద్యార్థుల నుంచి ఆయన యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ భవనంలో వినతి పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ప్రస్తుతం పర్యటనలో ఉన్నారని, ఆయన తిరిగి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు, విద్యార్థులతో సమావేశమై సమస్యలపై చర్చిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, లా కాలేజీ హాస్టల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల తండా నుంచి మలేషియాకు..

◆ అశోక్ కుమార్ ను స్పూర్తిగా తీసుకోవాలి
◆ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మారుమూల తండా నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న హనుమకొండ జిల్లా క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్‌ను యువ క్రీడాకారులు స్పూర్తిగా తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డి. అజీజ్ ఖాన్ అన్నారు. మలేషియాలో జరగనున్న అంతర్జాతీయ సెమినార్‌కు వెళ్తున్న సందర్భంగా శనివారం హనుమకొండ జేఎన్ఎస్‌లో అశోక్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రతిరాం తండాలో పుట్టిన అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడ కోచ్‌గా అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గొప్ప విషయమన్నారు. వరంగల్ ఎన్ఐటీలో ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేయడం అభినందనీయమన్నారు. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో క్రీడా స్టేడియాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే గుణం ఆయనదని ప్రశంసించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్‌కు వెళ్లడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఆయన సారథ్యంలో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో దూసుకుపోతున్నారని అభినందించారు. రెజ్లింగ్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ అశోక్ కుమార్ రెజ్లింగ్ క్రీడ వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నారని, ఆయన పనిచేసిన ప్రతి జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారయ్యారని కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా సంఘాల నాయకులు, కోచ్‌లు అశోక్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెట్‌బాల్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లిల్లీ ఫ్రాన్సిస్, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజలింగం, ఇతర క్రీడా అసోసియేషన్ల సభ్యులు, కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు జాతీయ రహదారిపై ప్రత్యేక చర్యలు

**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** 163వ జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్మకూరు సీఐ సంతోష్ తెలిపారు. రోడ్డు భద్రత, ఆర్టీసీ డిపో మేనేజర్‌తో కూడిన అధికారుల బృందం శనివారం ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను పరిశీలించిందని ఆయన పేర్కొన్నారు. గుడిపాడు సమీపంలోని ఎన్ఎస్ఆర్ డైరీ వద్ద ఉన్న యూటర్న్ వద్ద ఇటీవల జరిగిన ప్రమాదంలో ఇద్దరు మరణించిన నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ (రహదారిపై వేగాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసే గీతలు), సోలార్ బ్లింకింగ్ లైట్స్, తగిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని రోడ్డు భద్రత అధికారులు నిర్ణయించారు. జాతీయ రహదారిపై ఉన్న ఇతర లోపాలను కూడా అధికారులు గుర్తించారని, త్వరలోనే వేగ నియంత్రణకు సంబంధించిన సూచికలు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ అధికారి శ్రీనివాస్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, పరకాల డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



# జాంబవ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాంబవ భవన నిర్మాణానికి మాదిగ సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద రాజు మాదిగ అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దేవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో జిల్లా, మండల కమిటీలను ఏర్పాటు చేసి జాంబవ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలు పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించిన మహనీయుడు మందకృష్ణ మాదిగకు మాదిగ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపట్టి యాదగిరి మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి బొడ్డు దయాకర్ మాదిగ, జాతీయ ప్రచార కార్యదర్శి కుమ్మరి రాజయ్య మాదిగ, జాతీయ కమిటీ సభ్యులు ఎల్తూరి దిలీప్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ, రాష్ట్ర ట్రెజరర్ జాన్ విల్సన్ మాదిగ, ఆర్టీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మురళి మాదిగ, రాష్ట్ర నాయకులు పుల్ల శ్రీనివాస్ మాదిగ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు హర్షం రాజు మాదిగ, మునిగాల రవి, రాష్ట్ర నాయకులు ఓణపాకుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామాకు అడ్డంకులు తొలగించాలి

◆ జీవో నెంబర్ 106ను సవరించాలి
◆ అసైన్డ్ భూములకు పట్టాలు జారీ చేయండి
◆ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** కుడా, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని రైతులకూ సాదాబైనామా వర్తింపజేయాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.106ను సవరించాలని ఆయన కోరారు. శనివారం కమలాపూర్ మండలంలోని గూనిపర్తి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో నెం.106లో ఉన్న నిబంధనలను సవరించి, కుడా, హెచ్ఎండిఏ, మున్సిపల్, కార్పొరేషన్ల పరిధిలోని రైతులకూ సాదాబైనామాను వర్తింపజేయాలి. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఉచితంగా పేదల భూములను క్రమబద్ధీకరించాలి. గతంలో దరఖాస్తు చేసుకోని రైతులకు కూడా మరోసారి అవకాశం కల్పించాలి. అసైన్డ్ భూములకు కూడా సాదాబైనామా వర్తింపజేసి, వెంటనే పట్టాలు జారీ చేయాలి. భూములు అమ్ముకున్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకురావాలనే నిబంధనను రద్దు చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకుంటే రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మాదాసి సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరే ఐలయ్య, మోరే సారయ్య, ముత్యాల సామేలు, మిరపటి రవి, ముత్యాల తేజేశ్వర్, మిరపటి రవీందర్, ముత్యాల రాజేందర్, మోరే అంకుస్, హన్మకొండ సారయ్య, బొట్ల నాగరాజు, ముత్యాల శాంత, పెండెల కోమల, సోమిడి శైలజ, మిర్పటి కవిత, మిర్పటి కోడెపాక మోరే శ్రీలత పాల్గొన్నారు.

# కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

## ◆ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం, గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే 'సేవా పక్షం' కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన జరిగిన 'సేవా పక్షం' కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సౌద రమేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను నిలిపి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉన్నందున కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పి, బీజేపీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మండల సేవా పక్షం ముఖ్య అతిథి, జనగామ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని



అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శులు వల్లాల వెంకటేష్, చౌదరపల్లి సతీష్, కేశపురం రవి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి నాయక్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కదుగాయ రమేష్, సీనియర్ నాయకులు ప్రభాకర్, వల్లాల ఉపేందర్, లెక్కల దామోదర్ రెడ్డి, శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, బీజేవైఎం మండల అధ్యక్షులు బోల్ల రాజ్ కుమార్, చేవ్వ రాజు, భూక్యా ప్రవీణ్, జిల్లా, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** మండలంలోని పెద్దాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, హిందీ ఉపాధ్యాయురాలు అత్వార్ ఫాతిమాను శాలువాతో సత్కరించారు. ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ హిందీ మన రాజభాష అని, భారతదేశంలో అత్యధిక ప్రజలు హిందీలోనే మాట్లాడుతారని చెప్పారు. "హిందీ హమారీ షాన్ హై, భారత్ కీ పహచాన్ హై" అంటూ హిందీ భాష గొప్పతనాన్ని వివరించారు.అనంతరం, హిందీ ఉపాధ్యాయురాలు అత్వార్ ఫాతిమా మాట్లాడుతూ "హిందీ ఏకతా మే జోడ్నే వాలి కడీ హై, హిందీ ప్యారీ భాషా హై, హిందీ కో అప్నాయేంగే సంస్కృతి కో బచాయేంగే" అని అన్నారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ కూడా ఒకటని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ పాటలకు నృత్యాలు చేసి అలరించారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జస్టిస్ లక్ష్మణ్



**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ ఈరోజు సాయంకాలం సందర్శించారు. ఆలయానికి వచ్చిన జస్టిస్ లక్ష్మణ్‌కు ఆలయ ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. జస్టిస్ లక్ష్మణ్ వెంట హనుమకొండ జిల్లా న్యాయమూర్తి పట్టాభిరామారావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబ ఉన్నారు. ఆలయ ధర్మకర్తలైన తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, శ్రీమతి మోతుకూరి మయూరి రామేశ్వర్రావు మరియు ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**వరంగల్ వాయిస్, పరకాల:** వెల్లంపల్లి గ్రామంలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని జై భీమ్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు బొట్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్నందున ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని నిరుపేదలకు సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటిక్ నిపుణుడు డా. కె. విశ్వంత్ రెడ్డి (గోల్డ్ మెడలిస్ట్) ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించారు. ఈ క్యాంపులో ఉచిత కన్సల్టేషన్, రక్త పరీక్షలు, మరియు మందుల పంపిణీ జరిగాయి. అలాగే, దంత సంబంధిత వ్యాధులకు డా. ఎం. బాపురావు (బీడీఎస్, ఎండీఎస్) వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇంఛార్జీలు కాకి శరత్ చంద్ర, మచ్చ చందర్, పెండేల అజయ్, సలహాదారు కాకి సతీష్,



కార్యదర్శి బరిగెల విజేందర్, ఉపాధ్యక్షులు బరిగెల శ్రీను, కార్యవర్గ సభ్యులు మచ్చ టెనం, భవేష్, సుమంత్, దుర్గప్రసాద్, పవన్, స్టీఫెన్, రజినీకాంత్, బొట్ల రమ్య, అలాగే గ్రామ మాజీ సర్పంచ్ గంట సమ్మిరెడ్డి, ఉప సర్పంచ్ లత విక్రమ్, గ్రామ పెద్దలు కేతపాక రవి, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో రూ.89 లక్షల అభివృద్ధి పనులు

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.89 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించేందుకు శనివారం చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు చొరవతో మంజూరైన ఈ నిధులతో మార్కెట్ పాలకవర్గ భవన నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ల ఫోరం డైరెక్టర్‌గా నియమితులైన తౌటం ఝాన్సీ రాణి రవీందర్‌ను పాలకవర్గ సభ్యులు, మార్కెట్ సిబ్బంది శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, కెత్తె విజయేందర్, మిల్కూరి శ్రీనివాస్, ఆకినపల్లి భిక్షపతి, చకిలం దయాకర్, ఓరుసు తిరుపతి,



వంటకాల అనిల్ రెడ్డి, నెగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, కిన్నెర కృష్ణమూర్తి, మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి భిక్షపతి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, పుల్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురం ఆదం సేవలు చిరస్మరణీయం

## జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్:** నిరుపేద కుటుంబంలో పుట్టి, దశాబ్దాల పాటు పేద ప్రజలకు సేవలు అందించిన గంగాపురం ఆదం సేవలు చిరస్మరణీయమని సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి, పద్మశాలి సాంఘిక సేవ సంస్థ కోఆర్డినేటర్ చిట్యాల దయాకర్ అన్నారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆదం దశదిన కర్మ కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆదం కుమారులను పరామర్శించి, వారి కుటుంబం పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. దళిత కుటుంబంలో జన్మించిన గంగాపురం అమృతరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని, రాబోయే రోజుల్లో పార్టీ ఆయనకు సముచిత స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# సీఐ కరుణాకర్‌కు సన్మానం




**వరంగల్ వాయిస్, గణపురం :** మండల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) కరుణాకర్ రావును కాంగ్రెస్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం నూతన సీఐకి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్, ఏనుగుల సంపత్ కురుమ, తాళ్లపల్లి భాస్కరరావు, భైరగాని తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

## నర్సంపేట బస్టాండ్ అభివృద్ధికి ప్రతిపాదన నిధులు మంజూరు చేయాలని వినతి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** నర్సంపేట బస్టాండ్‌లో పలు అభివృద్ధి పనులను చేపట్టాలని, నెక్కొండ బస్టాండ్‌లో సీసీ ప్లాట్‌ఫాం నిర్మించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంది మాట్లాడుతూ నర్సంపేట బస్టాండ్ ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆయన మంత్రికి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ సింగ్ లాల్ ఉన్నారు.

# కమ్యూనిస్టులను ఎవరూ అంతం చేయలేరు

## ◆ సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను ఎవరూ అంతం చేయలేరని సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా శనివారం రఘునాథపల్లి మండలంలోని గబ్బెట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన గంగసాని గోపాల్ రెడ్డి, గంగసాని సత్యపాల్ రెడ్డిల స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టులను, ఆదివాసీలను ఎన్‌కౌంటర్ల పేరుతో అంతం చేస్తూ, ఆ ప్రాంతంలోని ఖనిజ సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలకు దోచిపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను ఎవరూ అంతం చేయలేరని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాతూరి సుగుణమ్మ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సోమయ్య, యాకూబ్, మల్లేష్, ప్రశాంత్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, గ్రామ కార్యదర్శి గుండ్ల మురళి, చిట్టాలు ఉప్పలయ్య, జనిగల అంజయ్య, మండల నాయకులు దామెర అబ్బయ్య, నాల్కపల్లి దయాకర్, పసుల డానియల్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## 'సేవా పక్వాడ' కార్యశాల



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 'సేవా పక్వాడ' కార్యక్రమం నిర్వహించారు. పరకాల బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో, 'సేవా పక్వాడ' కన్వీనర్ కుక్కల విజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల రామ రెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే 'సేవా పక్షం'లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. పి. జయంత్ లాల్, 'సేవా పక్వాడ' కో–కన్వీనర్ ఆకుల రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, నాయకులు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, మార్త రాజభద్రయ్య, మార్త బిక్షపతి, దార్న నారాయణ దాసు, వెనిశెట్టి శారద, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్, మరాఠీ నర్సింగరావు, దామా సతీష్, వెనిశెట్టి రాజేష్, సారంగ నరేష్, తడక విక్రం, పైండ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయానికి విరాళం

**వరంగల్ వాయిస్, గణపురం:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా, గణపురం మండలానికి చెందిన తాళ్లపల్లి సాయివర్ధన్ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్ తమ తాత కీర్తిశేషులు లక్ష్మయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆలయానికి రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం కార్తీక మాసంలో జరగనున్న గణపతి నవగ్రహ శివలింగం, నంది ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రతిష్టాపన మహోత్సవం కోసం ఆలయంలో కంకర, ఇటుకలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, బటిక స్వామి, మూల శ్రీనివాస్ గౌడ్, బూర రాజగోపాల్, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, దైవాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, ఉయ్యాల భిక్షపతి తదితర భక్తులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు అందజేత



**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** విద్యార్థినులు చదువుతో పాటు ఇతర నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలని రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షులు కె. శివప్రసాద్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రెండు కుట్టు మిషన్లను అందజేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ విషయం తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, రోటరీ క్లబ్ సెక్రటరీ జి. ఎల్లరాజు, పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాలలో ముందుండి, తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ జీవితంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, రోటరీ క్లబ్ వరంగల్ వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సీ.సీ.ఓ. గారె జయరాజ్, కేజీబీవీ సీఆర్టీలు సరోజ, సునీత, శోభారాణి, శిరీష, విజయభారతి, స్వప్న, దివ్య, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

### మంత్రి కొండా సురేఖ



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం హనుమకొండలోని రామ్ నగర్‌లో ఉన్న తన నివాసంలో ఆమె ప్రజల నుంచి వినతులను, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సావధానంగా విన్న మంత్రి సురేఖ, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించారు. గత ప్రభుత్వం కేవలం రంగురంగుల బ్రోచర్లు, వీడియోలలోనే అభివృద్ధిని చూపించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తుందని ఆమె అన్నారు. ప్రతిపక్షాలు తమ రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని, కానీ తాము చేస్తున్న అభివృద్ధి వారికి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం ప్రజాపాలనకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై టీపీసీసీ ఇంఛార్జిల సమీక్ష



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై టీపీసీసీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిలు ఝాన్సీ, కస్బా శ్రీనివాస్, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి చర్చించారు. ఝాన్సీ రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల ప్రణాళికపై కీలక చర్చలు జరిగాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి అవసరమైన వ్యూహాలు, బూత్ స్థాయి వరకు పార్టీ కార్యకర్తలను క్రియాశీలం చేయడం, స్థానిక సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లడం, అభ్యర్థి బలాన్ని వివరించడం వంటి అంశాలపై నేతలు విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి, ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. ప్రస్తుతం పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నందున, సమిష్టి కృషితో విజయం సాధించగలమని నాయకులు నమ్మకం వ్యక్తం చేశారు. కార్యకర్తలు ప్రజలతో కలిసిమెలిసి పనిచేసి పార్టీ బలాన్ని మరింత పెంచాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్ అన్నారు. శనివారం వరంగల్‌లో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో సురవరంకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుస్సా జనార్ధన్, సురవరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారని, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డికి ఆయన పెదనాన్న అవుతారని తెలిపారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ వంటి విద్యార్థి, యువజన సంఘాల్లో జాతీయ స్థాయిలో పనిచేసి దేశవ్యాప్తంగా ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన నేతృత్వంలో పనిచేసిన అనేక మంది విద్యార్థి, యువజన నాయకులు ఆ తర్వాత రాజకీయ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన గొప్ప వక్త అని, ఒక తరం యువతకు ఆయన ఆకర్షణగా నిలిచారని అన్నారు. ఆయన సమర్థవంతమైన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారని చెప్పారు. 2012లో సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, 2019 వరకు ఆ పదవిలో కొనసాగి, అనారోగ్య కారణాలతో తప్పుకున్నారని తెలిపారు. ఐఏఎల్ ఉమ్మడి జిల్లా తరపున సురవరంకు ఘన నివాళి అర్పిస్తున్నట్లు దుస్సా జనార్ధన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమనాథం శ్రీనివాస్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల మహాత్మా, న్యాయవాదులు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రీ, కొత్తపల్లి చిరంజీవి, పాము రమేష్, రాచకొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రైవేట్ భవనం నుంచి ప్రభుత్వ భవనంలోకి మార్చడానికి తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. కొత్త భవనం పూర్తయితే ప్రజలకు అన్ని వసతులతో కూడిన ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్ ఓని భాస్కర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్, అధికారులు పాల్గొన్నారు. కొత్తగా నిర్మించనున్న భవనం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

వరంగల్ వాయిస్
సినిమా
శనివారం 13 సెప్టెంబర్ 2025
7

# రెండో పెళ్లికి సిద్ధం

ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ– ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, –టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్ధలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.







# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో... హీరో తేజ సజ్జా ఆనందం

యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడిరచింది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు– వసూలుచేసినట్లు– తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు– నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు. 'హను–మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

### మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం

తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్ తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది.

# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

## హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు.



వరంగల్ వాయిస్ Evening Daily

GREATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, సెప్టెంబర్ 13, 2025

# విశ్వ సమైక్యతకు వారధి.. హిందీ!

ప్రపంచంలో ఏ దేశంలో కనిపించని విధంగా భారత దేశంలో అనేక భాషలు వాడుకలో ఉన్నాయి. విభిన్న సంస్కృతీ, సంప్రదాయా లను ఆచార వ్యవహారా లను కలిగి ఉండడం మరియు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ప్రత్యేకతకతగా సంతరించుకున్నది. విభిన్న రాష్ట్రాల భాషల మధ్య వారధిగా మరియు అనుసంధాన భాషగా హిందీ భాష ఎంతో విశిష్ట స్థానం కలిగి ఉంది. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం కోసం అధిక సంఖ్యారులు మాట్లాడే హిందీ భాషయే జాతీయ భాషగా ప్రోత్సహించదగింది అని గాంధీజీ 1906 లో ఇండియన్ ఒపీనియన్ పత్రిక ద్వారా ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ సభ హిందీని అధికార భాషగా, జాతీయ భాషగా స్వీకరిస్తూ 14 సెప్టెంబర్ 1949 న నిర్ణయించింది. అప్పటి నుండి 14 సెప్టెంబర్ ను ఒక చారిత్రక దినంగా భావిస్తూ ప్రతీ సం. హిందీ దినోత్సవం గా జరుపుకోవడం ఒక సంప్రదాయంగా మారింది. హిందీ జాతీయ భాషగానే కాకుండా ఆధునిక ప్రపంచంలో విశ్వవ్యాప్తం అయ్యింది. భారత ప్రధాని, విశ్వ గురు నరేంద్ర మోడీజీ హిందీ భాషలో తన ప్రసంగాలతో అంతర్జాతీయ ఖ్యాతి ని ఇనుమడింప జేసారు. నేడు హిందీ కంప్యూటర్, లాప్ టాప్, మొబైల్ వాడకంలో విశ్వవ్యాప్తమైన డిజిటల్ భాషగా కూడా ఖ్యాతి చెందింది.



**(14 సెప్టెంబర్)**
**హిందీ దినోత్సవం సందర్భంగా..**

### జాతీయ భాష హిందీ - నేపథ్యం..

హిందీని జాతీయ భాషగా స్వీకరించడానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే 29 ఆగస్టు 1947 న డా. బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 7గురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది. అప్పటి రాజ్యాంగ పరిషత్ లలో మరియు ముసాయిదా కమిటిల్లో అధికార భాష, విషయంలో విస్తృతంగా వాదోపవాదాలు జరిగాయి. ప్రాంతీయ భాషలు తమ అధికారాలు కోల్పోకుండా జాతీయ భాషతో సమాన అధికారిత కలిగి ఉండాలనే అభిప్రాయాలు పెల్లుబుకాయి. 5 ఆగస్టు 1949న ప్రాంతీయ భాషలు మరియు జాతీయ భాష మధ్య సమ న్యాయాన్ని గూర్చి రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు డా. రాజేంద్రప్రసాద్ ఒక తీర్మాణాన్ని ప్రతిపాదించారు. 7 ఆగష్టు 1949న సేఠ్ గోవింద్ దాస్ అధ్యక్షతన ఢిల్లీలో సాహిత్య సమ్మేళన్ వార్షిక సమావేశంలో పురుషోత్తం దాస్ టండన్ గారు హిందీని జాతీయ భాషగా గుర్తించాలని ప్రకటించారు. దీంతో రాజ్యాంగ సభలో తుఫాన్ లాంటి చర్చలు జరిగాయి. 22 ఆగస్టు 1949న డా. బి.ఆర్ అంబేద్కర్ ఒక తీర్మాణం ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ 10 సం. వరకు హిందీ తో పాటు ఆంగ్లం కూడా రాజభాషగా (అధికార భాష) గా ఉంటుంది. మరియు ప్రాంతీయ భాషలను రాజ్యాంగం యొక్క అనుబంధంలో స్థానం కల్పిస్తారు. 12 సెప్టెంబర్ 1949 న రాజ్యాంగ సభలో దేవనాగరీ లిపి అక్షరాలు, అంకెలు వాటి ప్రయోగం గూర్చి విస్తృత చర్చలు, వివాదాలు ఆరంభమైనవి. అప్పుడు డా. రాజేంద్ర ప్రసాద్ గారు రాజ్యాంగ సభ సభ్యులు, బ్లాక్ సంయమనాన్ని పాటించాల్సిందిగా కోరుతూ, రాజ్యాంగంలో ఏ ఇతర సమస్య జఠిలంగా లేదు కానీ భాషా సమస్య పట్ల పూర్తి దేశం రోజుల తరబడి, గంటల తరబడి, ఇంకా ప్రతీ క్షణం చర్చించాల్సిన అవసరం ఏర్పడిందని, ఉత్తర దక్షిణ ప్రాంతాలు ఏకాభిప్రాయంతో నే భాషలను ప్రయోగించాలని అన్నారు. దాదాపు 3 సం. సుదీర్ఘ చర్చల అనంతరం 14 సెప్టెంబర్ 1949 న హిందీ కి అధికార భాష హోదా కల్పిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు.

### జాతీయ భాషగా హిందీ.

రాజ్యాంగంలో ఆర్టికల్ 343 (1) ప్రకారం దేవనాగరీ లిపితో రాయబడే హింది రాజభాష (అధికార భాష) గా మరియు అంకెలు అంతర్జాతీయ పద్ధతిలో ప్రయోగించబడుతాయి. ఖండం (2)(1) ప్రకారం మొదటి 15 సం.ల వరకు ప్రభుత్వ కార్యకలాపాలు ఆంగ్లంలో కొనసాగుతాయి, తదనంతరం ఆంగ్లంతో పాటు హిందీ భాషా ప్రయోగం పై రాష్ట్రపతీ తగు ఆదేశాలు జారీ చేసారు. ఆర్టికల్ 344(1) ప్రకారం మొదటి 5 సం. ల తర్వాత రాష్ట్రపతి ఆదేశాల ద్వారా ఒక ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసారు. ఈ కమీషన్'కు ఒక ఆధ్యక్షుడు 8వ షెడ్యూల్ లోని విభిన్న భాషల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. హిందీ అమలు గూర్చి ఈ కమీషన్ చేసే సిఫార్సులను పరిశీలించడానికి/అమలు పర్చడానికి ఆర్టికల్ 114 లోని నాలుగవ అందం ప్రకారం 30 మంది సభ్యుల పార్లమెంటరీ కమిటీ ఏర్పాటవుతుంది. అందులో 20 లోకసభ, 10 రాజ్యసభ సభ్యులుంటారు. దీని ప్రకారం 1955 న రాజభాష ఆయోగ్ (జాతీ అధికార భాష సంఘం) ఏర్పాటయింది. ఈ సంఘం తన రిపోర్ట్ ను 1956 లో ప్రవేశ పెట్టింది. తదనంతరం అధికార భాష చట్టం 1963 రూపు దిద్దుకుంది. రాజభాష ఆయోగ్ మరియు పార్లమెంటరీ కమిటీ సంయిక్తంగా 1965 తర్వాత (నిర్ధారిత 15 సం.ల పిమ్మట) ఆంగ్లం ను సహ రాజభాషగా తీర్మాణించాయి. ఈ సందర్భంగా అప్పటి వార్తా పత్రికల్లో జవహర్ లాల్ నెహ్రు గారి చిరునవ్వుతో కూడిన ఒక ప్రభుత్వ ప్రకటన జారీ చేయబడింది. అందులో "అహిందీ భాషీ జబ్ తక్ దాహతే హై, తబ్ తగ్ అంగ్రేజ్ బనీ రహేగీ" అని అన్నారు. దీంతో. అహిందీ. భాష ప్రజలు ఎప్పటి వరకు రావాలనుకుంటారో అప్పటి వరకు ఆంగ్లం రాజభాషగా మిగిలి పోయినట్లయింది.

### హిందీ దినోత్సవం - ప్రాధాన్యం

జాతీయ ఐక్యత మరియు సాంస్కృతిక చిహ్నంగా హిందీ దినోత్సవం భారతీయ సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. రాజ్యాంగంలో సెప్టెంబర్ 14 న హిందీని అధికారిక భాషగా స్వీకరించే ఈ చారిత్రక నిర్ణయమే హిందీ దినోత్సవం. ఈ రోజుకు ఎంతో ప్రాధ్యాన్యత ఉంది. హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించడం, విద్య, పరిపాలన మరియు మీడియాతో సహా అన్ని రంగాల్లో దాని విస్తృతమైన ఉపయోగాన్ని ప్రోత్సహించడం. వ్యాస రచన, చర్చలు, కవితా పారాయణం మరియు క్విజ్ సహా వివిధ కార్యక్రమాలు మరియు కార్యకలాపాలు పాఠశాలలు, కళాశాలలు మరియు కార్యాలయాలలో నిర్వహించబడతాయి. ఇటువంటి వేడుకలు యువతకు వారి ప్రతిభను చూపించడానికి మరియు హిందీ యొక్క సాహిత్య వారసత్వంపై లోతైన అవగాహన పెంచుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కాలక్రమేణా, హిందీ దినోత్సవం ఒక అర్ధవంతమైన సందర్భంగా మారింది. హిందీ దినోత్సవం అధికారిక మరియు వ్యక్తిగత పరస్పర పనుల్లో హిందీ భాషను ఉపయోగించే వారిని ప్రోత్సహిస్తుంది. ఇంగ్లీష్ మరియు ఇతర ప్రాంతీయ భాషల వ్యాప్తి ఉన్నప్పటికీ, హిందీ వివిధ ప్రాంతాలు, మతాలు మరియు సంస్కృతుల ప్రజలను ఒకే త్రాటిపై తీసుకొచ్చే వేదికగా హిందీ దినోత్సవం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

### అంతర్జాతీయ భాషగా హిందీ

హిందీ జాతీయ భాషగానే కాకుండా ఆధునిక ప్రపంచంలో విశ్వవ్యాప్తం అయ్యింది. అంతర్జాల భాషగా కూడా హిందీ విశేష ప్రాచుర్యం పొందింది. యూనికోడ్ భాష వెబ్ సైట్ మరియు సెల్ ఫోన్లలో సైతం అంతర్జాల మార్యను భాషగా గుర్తింపు పొందింది. హిందీ భాషా పరిజ్ఞానం ఉన్నవారికే మల్టీ నేషనల్ కంపెనీలు ప్రాధాన్యత కల్పిస్తున్నాయి. ప్రజల నాడిని పట్టుకుంటేనే కంపెనీల మనుగడ ఉంది కాబట్టి ఆధునిక కార్పోరేట్ కంపెనీలు సైతం ఆంగ్లంతో పాటు హిందీ భాషా పరిజ్ఞానం ఉన్న వారికే ప్రాధాన్యతనిస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో స్థిరపడ్డ భారతీయులు హిందీ భాషను పాఠశాలల్లో, కళాశాలల్లో అమలు వర్చాలని పట్టుపడుతున్నారు భారత ప్రధాని, విశ్వ గురు నరేంద్ర మోడీజీ హిందీ భాషలో తన ప్రసంగాలతో అంతర్జాతీయ ఖ్యాతి ని ఇనుమడింప జేసారు. కంప్యూటర్, లాప్ టాప్, మొబైల్ వాడకంలో విశ్వవ్యాప్తమైన డిజిటల్ భాషగా కూడా నేడు హిందీ ఖ్యాతి చెందింది. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు హిందీ దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకుంటాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ అంశాలపై ఉపన్యాసాలు హిందీలో నిర్వహించబడతాయి.ప్రపంచంలో హిందీని అభివృద్ధి చేయడం మరియు ప్రచారం చేయడం అనే లక్ష్యంతో ప్రపంచ హిందీ సమావేశాలు ప్రారంభించబడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల మధ్య ఐకమత్యం, సౌభ్రాతృత్వాన్ని పెంచుటకు భావిష్యత్తులో విశ్వ భాషగా హిందీ యే శక్తి వంతమైన సాధనం కాగలదు.



**డాక్టర్ జి.శ్రీధర్ సుమన్,**
**డీఐఈఓ, వరంగల్**
**వ్యవస్థాపక అధ్యక్షులు,**
**హిందీ సేవాభారతి,**

# మావోయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

## డీజీపీ జితేందర్ ధ్రువీకరణ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు ఈమె. శనివారం ఈ విషయాన్ని డీజీపీ జితేందర్ వెల్లడించారు. 2011లో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కిషన్ జీ సతీమణి అయిన సుజాతక్క ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇంఛార్జిగా ఉన్నారని తెలిపారు. సుజాతక్కపై మొత్తం 106 కేసులు ఉన్నాయని, ఆమె లొంగుబాటుకు రూ. కోటి రివార్డు ఉందని చెప్పారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు కూడా లొంగిపోయినట్లు తెలుస్తోంది. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించిన సుజాతక్క, 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాల వల్ల ఆమె జనజీవన స్రవంతిలోకి రావడానికి నిర్ణయించుకున్నారని డీజీపీ తెలిపారు. సుజాతక్కకు రూ. 25 లక్షల రివార్డు అందిస్తామని ఆయన చెప్పారు. మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలా మంది మావోయిస్టులు ఇప్పటికే లొంగిపోయారని జితేందర్ తెలిపారు.

# స్టడీ టూర్ వాయిదా వేయండి

## సామాజికవేత్త ఎల్ శ్రీనివాస్ విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** స్టడీ టూర్ పేరిట నగర మేయర్, కార్పొరేటర్లు, అధికారులు నిర్వహించనున్న టూర్ ను వాయిదా వేయాలని సామాజికవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పదవీకాలం ఆరు నెలలు కూడా లేని సమయంలో ప్రజల సొమ్ముతో దుబారా ఖర్చు చేసి టూర్ వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. అలాగే ఆకాల వర్షాలతో, వరదలతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నా ఇవేమీ పట్టించుకోకుండా స్టడీ టూర్ పేరు మీద ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో స్థానిక కాంగ్రెస్ పెద్దలు కూడా స్పందించాలన్నారు. త్వరలో జరుగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీకి చెడ్డపేరు రాకుండా ఉండాలంటే ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దీనిపై కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని కోరుకుంటున్నట్లు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.




# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి–అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ కోరారు. జాతీయ స్థాయిలో నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాకోర్టులోని 10 కోర్టుల భవనంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ– వరంగల్ చైర్మన్స్ వీబీ.నిర్మలా గీతాంబ, పట్టాభి రామారావు, కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, హనుమకొండ జిల్లా కలెక్టర్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ మెంబర్లు, ఉమ్మడి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు కృషి చేయాలన్నారు. న్యాయమూర్తులు పాత సివిల్ కేసులపై దృష్టి సారించి, మధ్యవర్తిత్వం నిర్వహించి, కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బిల్డింగ్ ముందు మధ్యవర్తిత్వం ద్వారా జరిగే లాభాల బ్యానర్ ను ఆవిష్కరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com